GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

గురువారం 6-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## సింగరేణి మాజీ ఉద్యోగస్తుల ప్లాట్లు కబ్జా..?


### రామేశ్వరం బండ, ఇంద్రేశం మున్సిపాలిటీలో కబ్జా కలకలం




1985లో కొనుగోలు చేసిన ప్లాట్లపై వివాదంపై కమిషనర్‌కు బాధితుల వినతి

- 40 ఏళ్ల క్రితం చెమటోడ్చి కొన్న ప్లాట్లలోకి ఇప్పుడు మమ్మల్ని అడుగుపెట్టనివ్వడం లేదంటున్న బాధితులు
- ప్లాట్ల చుట్టూ ఫెన్సింగ్ చేసి, సి.సి కెమెరాలు ఏర్పాటు చేసి యజమానులనే అడ్డుకుంటున్నారని వ్యాఖ్య
- ప్రజావాణిలో 9 సార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్న బాధితులు
- 1985లో 350 గజాల ప్లాట్లు కొనుగోలు చేశామన్న బాధితులు
- ఇప్పుడు 200 గజాల ప్లాట్లుగా మళ్లీ లే అవుట్ చేసి విక్రయిస్తున్నారని ఆరోపణ
- కోర్టును ఆశ్రయించినా సమస్య పరిష్కారం కాలేదన్న బాధితులు
- ప్రభుత్వం జోక్యం చేసుకుని మా ప్లాట్లు మాకు ఇప్పించాలని విజ్ఞప్తి

2లో



ఫెన్సింగ్‌తో చుట్టుముట్టిన ప్లాట్లు | సీసీ కెమెరాలతో నిఘా | 1985 లేఅవుట్ ప్లాన్ (350 గజాలు) | ప్రస్తుతం లేఅవుట్ మార్పు (200 గజాలు) | 1985 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ | చెల్లింపు రసీదు (1985)

## నాటుడే కానీ సంరక్షణేదీ...?

### నాడు హరితహారం....నేడు వన మహోత్సవం...

అధికారులూ... జర నిద్రలేవండి

- మొక్కల పెంపకం పేరుతో కోట్లు వృధా
- ఆర్భాటమే తప్ప ఆచరణ శూన్యం
- పాలకిడులో మొక్కల లెక్కలు కాగితాలకే పరిమితమా..!



మొక్కలు నాటామా.. లెక్కలు చెప్పామా అన్న చందానా అధికారుల తీరు

2లో

## రెడ్ లైట్ ఎరియా తలపిస్తున్న శ్రీశైలం ప్రధాన రహదారి.....?






నిఘా వ్యవస్థ నిద్రిస్తే...... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.

- రెడ్ లైట్ ఏరియా తలపిస్తున్న శ్రీశైలం ప్రధాన రహదారి.....?
- అర్ధనగ్న దుస్తులతో రోడ్డుపై నిలబడి అసభ్య ప్రవర్తనలు చేస్తున్న ఇజ్రాలు...!
- రావిర్యాల గేటు నుండి మహేశ్వరం గేటు వరకు హిజ్రాల అడ్డాలు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న కుటుంబ సభ్యులతో వెళ్ళే వాహనదారులు
- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న రాత్రి వేళ గస్తీ తిరుగుతున్న పెట్రోలింగ్ పోలీసులు
- హిజ్రాల ఆగడాలను అరికట్టాలని పోలీసులను కోరుతున్న వాహనదారులు

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)

మహేశ్వరం నియోజక వర్గం ఫ్యూచర్ సిటి కమిషనరేట్ పరిధిలో రోజురోజుకు పెరిగిపోతున్న హిజ్రాల ఆగడాలు రాత్రి 7 గంటల నుంచి అర్ధరాత్రి 12. ఒంటి గంట వరకు శ్రీశైలం ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరుపక్కల అర్ధనగ్న దుస్తులు ధరించి అసభ్య ప్రవర్తనాలు చేస్తూ వాహనదారులను ఇబ్బందులు పెడుతున్నారు రాను రాను శ్రీశైలం ప్రధాన రహదారి రెడ్ లైట్ ఏరియా గా మారుతుందేమోనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు హైదరాబాద్ నుండి వెళ్లే వాహనదారులు కార్లలో ద్విచక్ర వాహనాలపై వెళ్తుంటారు రావిర్యాల గేటు నుంచి మహేశ్వరం గేట్ వరకు ఒక్కసారిగా చెట్ల పొదల నుంచి వచ్చి అర్ధనగ్న దుస్తులతో అసభ్య ప్రవర్తన చేస్తూ ఐదు,ఆరు మంది వచ్చి వాహనదారులను అడ్డుకుంటున్నారు ఒక్కసారిగా వాహనాలు ఆపడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. హిజ్రాలు అడ్డుపడటంతో కుటుంబ సభ్యులతో వెళ్లే వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. చిన్న పిల్లలు వాళ్లను చూసి భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి పోలీసులు పెట్రోలింగ్ వాహనాలపై గస్తీలు కొడుతున్న వారు చూసి చూడనట్టుగా వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు హిజ్రాల ఆగడాలను వెంటనే స్థానిక పోలీసులు అరికట్టాలని అరికట్టాలని అధికారులను కోరుతున్నారు.



# నాటుడే కానీ సంరక్షణేది...?

**క్రైమ్ మిర్రర్,పాలకీడు :** వన మహోత్సవం కింద లక్షల సంఖ్యలో మొక్కలు నాటుతున్నప్పటికీ, తగిన రక్షణ కరువు కావడంతో చాలా చోట్ల మొక్కలు ఎండిపోతున్నాయి లేదా నశిస్తున్నాయి. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని బతికించడం కూడా అంతే ముఖ్యం. కానీ సరైన పర్యవేక్షణ, అధికారులు నిర్లక్ష్యం,నీటి వసతి లేకపోవడంతో లక్ష్యాలు నీరుగారిపోతున్నాయి. పాలకీడు మండలంలో కొన్ని గ్రామాలలో నాటిన మొక్కలకు సరైన నీరు, ట్రీ-గార్డులు, పర్యవేక్షణ కొరవడటంతో చాలా చోట్ల అవి ఎండిపోతున్నాయి .కొన్ని పశువుల పాలై నాశనమవుతున్నాయి. లక్ష్యాల సాధన పేరుతో కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో తగిన సంరక్షణ చర్యలు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది.ప్రతి ఏడాది వర్షాకాలం రాగానే ప్రభుత్వ హడావుడి మొదలవుతుంది. ప్రతి ఏటా జూన్, జులై మాసాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఇందుకోసం జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్దేశించి, మొక్కలు నాటించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయిస్తుంది. గత ప్రభుత్వం హరితహారం పథకం ద్వారా మొక్కలు నాటిస్తే, ప్రస్తుత ప్రభుత్వం వన మహోత్సవాల పేరిట మొక్కలు నాటిస్తోంది. కానీ ఈ మొక్కలు నాటే కార్యక్రమం అపహాస్యంగా మారుతోంది.మొక్కలు నాటేందుకు, వాటి సంరక్షణకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుంది. మంత్రులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు వచ్చిన సమయంలో హడావుడిగా మొక్కలు నాటి, ఆ తర్వాత వాటి గురించి పట్టించుకోకపోవడంతో ఈ కార్యక్రమం అపహాస్యమవుతోంది. వాటి సంరక్షణకు ,రోజూ నీళ్లు పోసేందుకు కూడా నిధులు ఇస్తున్న సమయంలో, మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అవగతం కావడం లేదు. ఇది ఒక తంతుగా మారుతోంది. నర్సరీలకు తీసుకొచ్చే మొక్కలు కొన్ని నర్సరీలలోనే పాడవుతున్నాయి. మరికొన్ని నాటేందుకు తీసుకెళ్లి పడేస్తున్నారు. నాటిన మొక్కలను పట్టించుకోకుండా వదిలేయడంతో అవి ఎండిపోతున్నాయి.ప్రధాన రహదారుల వెంట ప్రతి ఏడాది వన మహోత్సవాలు లేదా హరితహారం కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. నిరుడు నాటిన మొక్కలు ఏమయ్యాయని ఏ అధికారి, ఏ ప్రజాప్రతినిధి ప్రశ్నించడు. ఇప్పటికైనా మొక్కలు నాటేందుకు మాత్రమే కాకుండా, వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తే పచ్చదనంతో పాటు కోట్లాది రూపాయలు వృథా కాకుండా ఉంటాయి. తద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడిన వారమవుతాం. ఆ విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నమస్తే తెలంగాణ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బిరుదు చందర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నమస్తే తెలంగాణ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బిరుదు చందర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా బిరుదు చందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య చికిత్స తీసుకుని త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామిడి రాంరెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, కర్రె బలవంత్, గట్టు మైపాల్, దిండు భూపేష్, శ్రీను నాయక్, మహేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, జర్నలిస్ట్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.






## సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి**


**పాలకీడు మండల ఎస్ఐ కోటేష్**


**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** పాలకీడు మండలం బొత్తలపాలెం గ్రామంలో బుధవారం సైబర్ నేరాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సురక్ష కా తిరంగా - టువర్డ్స్ ఎ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సు జరిగింది.పాలకవీడు సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాల పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాలకవీడు ఎస్ఐ కోటేష్ మాట్లాడుతూ సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో విద్యార్థులను,ప్రజలను మోసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే డిజిటల్ భద్రతా నియమాలను తెలుసుకోవాలని పేర్కొంటూ జాగ్రత్తలను వివరించారు.ఆన్‌లైన్ టాస్కుల పేరుతో వచ్చే నకిలీ ఆఫర్లను, లాటరీలను నమ్మి మోసపోవద్దని, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయకూడదని తెలిపారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే ఆలస్యం చేయకుండా సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.



## సింగరేణి మాజీ ఉద్యోగస్తుల ప్లాట్లు కబ్జా..?

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్:** ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వరబండ గ్రామం సర్వే నంబర్లు 183, 184, 221లో ఉన్న ప్లాట్లపై ఆక్రమణలు, నిర్మాణ అనుమతుల మంజూరుపై వివాదం నెలకొంది. 1985లో ప్లాట్లు కొనుగోలు చేసినట్లు చెబుతున్న సింగరేణి మాజీ ఉద్యోగస్తులు, తమ స్థలాలను కొందరు అక్రమంగా ఆక్రమించి, నకిలీ ప్లాట్ నంబర్లతో నిర్మాణ అనుమతులు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, ఎల్ఆర్ఎస్ అనుమతులు, లేఅవుట్ డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని, ఇప్పటికే పోలీస్ స్టేషన్, జిల్లా కలెక్టర్ ప్రజావాణి, జిల్లా ఎస్పీ, హెచ్ఎండీఏ, డీఆర్వో తదితర అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలోనే తొమ్మిది సార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం లభించలేదని వాపోయారు. సర్వే నంబర్ 221లో తమ ప్లాట్ల వద్దకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, ఫెన్సింగ్ వేసి, సిసి కెమెరాలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. హద్దురాళ్లను తొలగించారని కూడా పేర్కొన్నారు. 2018లో అప్పటి పంచాయతీ, అనంతరం 2020లో రామేశ్వరబండ పంచాయతీ నుంచి నిర్మాణ అనుమతులు, ఎక్స్‌టెన్షన్ పొందినట్లు తెలిపారు. మంగళవారం అదనపు జిల్లా కలెక్టర్ పాండును కలిసి తమ సమస్య వివరించినట్లు బాధితులు తెలిపారు. తమ ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, వివాదాస్పద ప్లాట్లకు ఎలాంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకుని తమ హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వం, సంబంధిత అధికారులను బాధితులు కోరారు.







## 'ప్రజావాణి'తో సమస్యలకు శాశ్వత పరిష్కారం



క్రైమ్ మిర్రర్,మంగపేట: ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చి ప్రజావాణితో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపల్లి వెంకటేశ్వర్లు అన్నారు.ప్రజల గోడును వినేందుకు ప్రజలే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే రోజులకు స్వస్తి పలుకుతూ, ప్రభుత్వమే ప్రజల సమస్యలను స్వయంగా స్వీకరించి పరిష్కరించే లక్ష్యంతో ప్రతిష్ఠాత్మక 'ప్రజావాణి' కార్యక్రమాన్ని మండల స్థాయికి విస్తరించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తహసీల్దార్, ఎంపీఓ, మండల వ్యవసాయ అధికారి, ఎంఈఓ, వైద్యాధికారులు, పోలీసు శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు ఒకే వేదికపై ప్రజల అర్జీలను స్వీకరించి వెంటనే పరిష్కార ప్రక్రియ ప్రారంభిస్తారని తెలిపారు.ప్రతి ఫిర్యాదును ప్రజావాణి పోర్టల్లో నమోదు చేసి గ్రీవెన్స్ ఐడీతో రసీదు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.సమస్యలతో వచ్చే పిర్యాదు దారులకు అన్ని రకాల సదుపాయాలు అధికారులు కల్పిస్తారని తెలిపారు.గత పాలనలో ప్రజల సమస్యలు ఫైళ్లకే పరిమితమయ్యాయని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి సమస్యకు గడువు,ప్రతి ఫిర్యాదుకు గుర్తింపు,ప్రతి అర్జీకి పరిష్కారం చూపే విధానాన్ని అమలు చేస్తుందని కావునా మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించు కోవాలని పిలుపునిచ్చారు.

## దశదిన కర్మలకు ఆర్థిక సహాయం

క్రైమ్ మిర్రర్,మంగపేట: మండలంలోని రమణక్కపేట గ్రామానికి చెందిన కొగిల ముత్తయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో చనిపోగా స్థానిక పార్టీ నాయకులచే విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్ బుధవారం వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దశదిన కర్మలకు రూ, 5000 నగదును ఆర్థిక సాయంగా అందించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.అనంతరం కిడ్నీ సమస్య తో బాధపడుతున్న మంచాల నాగేంద్ర బాబు ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ మాజీ అధ్యక్షుడు గుమ్మల వీరస్వామి,మండల నాయకులు కొమరం చంటి, మాటూరి ఏడుకొండలు, సుధీర్, పుల్లారావు, సంతోష్, ఇందారపు రమేష్, మహేష్, బన్ను, బట్టా వీరస్వామి, నవీన్, వంశీ,రాకేష్, సంపత్, నరేష్, సాంబయ్య, గుండారపు రమేష్, శ్రీను, లక్ష్మయ్య, సాంబయ్య, ప్రశాంత్, కిరణ్, మధు, రామకృష్ణ, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు



# ప్రాణాలతో వెళ్లి..మృతదేహంగా తిరిగొచ్చిన అంకయ్య..!!

**వరద ఉద్ధృతిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పై శశాంక్**

**ప్రాణ భద్రతే ముఖ్యం..పోలీసుల హెచ్చరిక**

**ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ప్రమాదాలు నివారించగలం : సీఐ**



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: పలిమెల మండలం సర్వేపేట గ్రామ సమీపంలోని వాగులో గల్లంతైన వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు, డీఆర్ఎఫ్ సిబ్బంది, మత్స్యకారులు, గజ ఈతగాళ్ల సంయుక్త గాలింపు చర్యల్లో బుధవారం వెలికితీశారు. గ్రామానికి చెందిన కుమ్మరి అంకయ్య ఈ నెల 4 న కుమ్మరి బక్కయ్యతో కలిసి చేపల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు వాగులో మునిగి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న వెంటనే పలిమెల ఎస్ఐ పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చేపట్టినా, చీకటి పడటం మరియు ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆ రోజు చర్యలను నిలిపివేశారు. బుధవారం ఉదయం 5 గంటల నుంచి మహదేవ్‌పూర్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలిమెల ఎస్ఐ శశాంక్, ఆర్ఎస్ఐ అజహర్, డీఆర్ఎఫ్ సిబ్బంది, పలిమెల పోలీసులు, పంకెన మత్స్యకారులు, గజ ఈతగాళ్లు సమన్వయంతో గాలింపును ముమ్మరం చేశారు. బురదతో నిండిన నీరు, లోతైన ప్రవాహం, ప్రతికూల వాతావరణం వంటి క్లిష్ట పరిస్థితులను అధిగమిస్తూ నిరంతర శ్రమతో గాలింపు కొనసాగించగా, మధ్యాహ్నం సుమారు 12 గంటలకు అంకయ్య మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు. అనంతరం పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బురద నీటిలో గంటల తరబడి శ్రమించి గాలింపు చేపట్టిన డీఆర్ఎఫ్ సిబ్బంది, మత్స్యకారులు, గజ ఈతగాళ్ల సేవలను మండల ప్రజలు అభినందించారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంతో పాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదిలో వరద ప్రవాహం పెరిగిందని పలిమెల పోలీసులు తెలిపారు. గోదావరి తీరం వెంట చేపల వేట, పశువులను మేపడం లేదా ఇతర అవసరాల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దని ప్రజలకు సూచించారు. వరద ఉద్ధృతి పూర్తిగా తగ్గే వరకు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# చేనేత సహకార సంఘాల ఏర్పాటులో కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

**నూతన పాలకవర్గం అభినందన సభలో శాసనమండలి మాజీ సభ్యులు చెరుపల్లి**



చిట్యాల క్రైమ్ మిర్రర్: చేనేత కార్మికులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం చేనేత సహకార సంఘాల వ్యవస్థను ఏర్పాటుకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి మరువలేనిదని శాసనమండలి మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో బుధవారం చేనేత సహకార సంఘ కార్యాలయము ప్రారంభించిన అనంతరం నూతన అధ్యక్షులు గంజి సుధాకర్ అధ్యక్షతన జరిగిన పాలకవర్గ అభినందన సభలో ఆయన మాట్లాడుతూ చిట్యాల లో చేనేత సహకార సంఘం భవనము ఏర్పాటుకు తాను మండల పరిషత్ అధ్యక్షుడిగా,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా ఉన్న కాలంలో 1988లో పాలకేంద్రం ఎదురుగా 377 గజాల భూమిని కొనుగోలు చేశామని తెలిపారు. ఆ భూమిలో నాటి కలెక్టర్ దయాచారి చేతిలో మీదుగా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయించడం జరిగిందని తెలిపారు. అన్ని పార్టీల నాయకుల సహకారం తోటి చేనేత సహకార సంఘ భవనము ఏర్పాటుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు చెరుపల్లి రామచంద్రం, మిరియాల శ్రీనివాస్, భక్త మార్కండేయ సంక్షేమ సంగం అధ్యక్షులు జెల్లమనోహర్, కార్యదర్శి గంజి వెంకటేశం, చేనేత సహకార సంఘం ప్రధాన కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు మిర్యాల వెంకటేశం ,కోశాధికారి కోట రాంబాబు, డైరెక్టర్లు వడ్డేపల్లి రాములు, మిర్యాల ప్రకాష్, మిర్యాల నరేందర్, గంజి దేవకమ్మ, కులపెద్దలు సంగిశెట్టి మనోహర్, ఆనందం వెంకటేశం, నాగరాజు,గంజి కనకయ్య , గంజి గోవర్ధన్ ,గుజ్జరి యాదగిరి, తడక మురళి ,పురుషోత్తం, సదానందం,మూడ వెంకటాద్రి ,రఘు,తులసి,దశరథ, చెరుపల్లి రఘునాధం, మిరియాల సత్యనారాయణ ,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లావణ్య ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

**పాల్గొన్న వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు**

చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో అంగన్వాడీ కేంద్రంలో ఐ సి డి ఎస్ సిడిపిఒ లావణ్య ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుండబోయిన శ్రీలక్ష్మి సైదులు మాట్లాడుతూ ముర్రుపాలు అమృతం లాంటివి బిడ్డ పుట్టగానే గంటలోపు బిడ్డకు పట్టించాలని ముర్రుపాలు బిడ్డకు మొదటి టీ కాగా పనిచేస్తుందని ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు ఏలాంటి ఇతర పదార్థాలు పెట్టకుండా తల్లి పాలు పట్టించాలని రెండు సంవత్సరాలు తల్లిపాలు కొనసాగించాలని గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంలో ఆరు నెలల పాపలకు అన్న ప్రసన్న కార్యక్రమమును కూడా నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా ఐసిడిఎస్ నుండి అందించిన అంగన్వాడీ బాలురు బాలికలకు యూనిఫారం వైస్ చైర్మన్ గుండె బోయిన శ్రీలక్ష్మి సైదులు చేతులమీదుగా అందజేయడం జరిగినది తల్లిపాల వారోత్సవాల ర్యాలీ తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో షబానా ,రెండో వార్డ్ కౌన్సిలర్ కో ఆప్షన్ నెంబర్ బెల్లి సత్తయ్య, నాలుగో వార్డ్ కోనేటి ఎల్లయ్య , అంగన్వాడి టీచర్లు అరుణ, జ్యోతి, అపర్ణ, బుజ్జమ్మ ,కృష్ణవేణి ,శోభారాణి కోనేటి మమత, వరమ్మ ,తల్లిదండ్రులు బాలింతలు తదితరులు పాల్గొనడం జరిగింది





# బీఆర్ఎస్ నేత రాజా రమేష్ తీరుపై కాంగ్రెస్ మండిపాటు

**కమిషనర్‌పై వ్యాఖ్యలు, బెదిరింపులను ఖండించిన ఎస్సీ సెల్ నాయకులు పైడిమల్ల నర్సింగ్, దాముక రమేష్**

**అధికారులను దూషించడం అహంకారానికి నిదర్శనం**

**ప్రజాస్వామ్య పద్ధతిలోనే ప్రశ్నించాలని హితవు**

**రామకృష్ణాపూర్: ఆగస్టు 5 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్‌పై బీఆర్ఎస్ నాయకుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త డాక్టర్ రాజా రమేష్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు, బెదిరింపులను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్, ఎస్సీ సెల్ నాయకుడు దాముక రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ భర్తగా రాజా రమేష్ ఏ హోదాతో కార్యాలయానికి వెళ్లి అధికారులను బెదిరిస్తున్నారని పైడిమల్ల నర్సింగ్ ప్రశ్నించారు. చదువుకున్న వ్యక్తిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించి నడుచుకోవాలని, రౌడీయిజం మాని ప్రజాస్వామ్య పద్ధతిలోనే వ్యవహరించాలని హితవు పలికారు. అధికారుల పనితీరుపై అభ్యంతరాలుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలే తప్ప, ఒత్తిళ్లు తేవడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సూచనల మేరకే రాజా రమేష్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ పాలనలో అధికార దుర్వినియోగానికి పాల్పడి పోలీసులు, రెవెన్యూ వ్యవస్థలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోందని, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో పేదలకు మేలు జరుగుతోందని తెలిపారు. కాంగ్రెస్ పాలనకు, బీఆర్ఎస్ పాలనకు ఉన్న తేడాపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.



రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు. అనంతరం నాయకుడు దాముక రమేష్ మాట్లాడుతూ.. రాజా రమేష్ చేసిన ఆరోపణలన్నీ రాజకీయ లబ్ధి కోసమేనని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్‌ను "కాంగ్రెస్ తొత్తు", "బిచ్చగాడు" అని దూషించడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్ల ఇళ్ల చుట్టూ కమిషనర్ ఊడిగం చేస్తున్నారంటూ చేస్తున్న ప్రచారంలో నిజం లేదని, ధైర్యముంటే ఆధారాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అధికారులపై దాడి చేసి, అనుచితంగా ప్రవర్తించినందుకే ఆయనపై కేసు నమోదైందన్నారు. ఎన్నికలు ముగిసి ఆరు నెలలవుతున్నా ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నిత్యం రచ్చ చేయడం తగదని, మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధిపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ జంగం కళ, మాజీ ఎంపీటీసీ పుల్లూరి కళ్యాణ్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క శ్రీనివాస్,కార్యదర్శి సాయి కృష్ణ, నాయకులు నేరెళ్ల చంద్రయ్య, యూత్ నాయకులు రాజ్ కుమార్,రంజిత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సి యం రిలీఫ్ చెక్కుల పంపిణీ:

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఓర్సు సునీత 60 వేల రూపాయలు సాగర్ల యాదయ్య 60000 .గుంటూజి శైలజ 60 వేల రూపాయలు. శిరస్సు సుజాత 24 వేల రూపాయలు. గుండెపురి శీను 24 వేల రూపాయలు చెక్కులను అందజేసిన పెద్ద కాపర్తి సర్పంచ్ కాటశీ వెంకటేశం . తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి ప్రైవేటు ఆసుపత్రిలో అత్యవసర చికిత్సలు చేయించుకున్న వర్తిస్తుంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు యాదయ్య, నీలకంఠశీ లింగస్వామి, సాగర్ల నాగరాజు ,ఆనగంటి నరేష్ ,ఏర్పుల నరసింహ, గుండెపురి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రజల ప్రతి ఒక్కరూ సహకరించాలి

**ఆవుల సుందరయ్య**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకపర్తి గ్రామంలో అభివృద్ధి, సమస్యలపై అవగాహన సదస్సు చిన్నకపర్తి గ్రామంలో ఊరి అభివృద్ధి, ఎదుర్కొంటున్న సమస్యల గురించి గ్రామ మహిళలతో సర్పంచ్, ఇతర అధికారులు చర్చించి, అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యలపై గ్రామ మహిళలను నేరుగా అడిగి వివరాలు తెలుసుకున్నా గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్. వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల (సీజనల్ వ్యాధులు) పట్ల ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు పారిశుధ్యం ఒ తాగునీరు: గ్రామంలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, మంచినీటిని వృథా చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు గ్రామాభివృద్ధికి ప్రజల సహాయ సహకారాలు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఇట్టి సదస్సులో పాల్గొన్న ఆవుల సుందరయ్య యాదవ్ గ్రామ సర్పంచ్ ,ఆవుల మాధవి యాదవ్ ,శ్రీనిధి డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి,పాకాల నర్సింహా 1వ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# కొత్ర గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం





**ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం**

**మహిళా సమాఖ్య భవనానికి ఘనంగా శంకుస్థాపన**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వెల్దండ మండలం కొట్రా గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు నూతనోత్సాహాన్ని సంతరించుకున్నాయి. బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అనంతరం మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు దోహదపడే మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబం కల అని, ఆ కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మహిళా సమాఖ్య భవనం నిర్మాణంతో స్వయం సహాయక సంఘాల మహిళలకు సమావేశాలు నిర్వహించుకోవడానికి, శిక్షణా కార్యక్రమాలు చేపట్టడానికి, ఉపాధి అవకాశాలను మరింత విస్తరించుకోవడానికి అనువైన వేదిక ఏర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, మహిళలు వాటిని సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రోడ్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి రంగాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో గ్రామాలను అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లి పాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** తాళ్ల సింగారం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను సర్పంచ్ జటంగి నాగలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ జటంగి నాగలక్ష్మి మాట్లాడుతూ.. పుట్టిన గంటలోపే శిశువుకు తల్లి పాలు పట్టించడం, తొలి ఆరు నెలల పాటు తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లి పాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, ప్రతి తల్లి తప్పనిసరిగా తల్లి పాలను అందించాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది శిశు సంరక్షణ, తల్లుల ఆరోగ్యం, పోషకాహారంపై పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమణ,సునిత యాదమ్మ, ఇందిరా ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, గ్రామ పెద్దలు మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి రాజారమేష్ భరోసా




**రామకృష్ణాపూర్, ఆగస్టు 5(క్రైమ్ మిర్రర్):** క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి రాజారమేష్ హామీ ఇచ్చారు. బుధవారం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆమెను కలిసి కొత్త ప్రభుత్వ ఉత్తర్వుల అమలుతో తమ వేతనాల్లో నెలకు రూ.1,500 నుంచి రూ.2,000 వరకు తగ్గుదల వచ్చే అవకాశం ఉందని వివరించారు. సమీప మున్సిపాలిటీల్లో మాత్రం పాత వేతనాలే కొనసాగుతున్నాయని, తమకు కూడా అదే విధంగా అమలు చేయాలని కోరారు.దీనిపై స్పందించిన చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి రాజారమేష్, ఈ అంశాన్ని సీడీఎంఏ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పాత వేతనాలే కొనసాగించేలా ప్రయత్నిస్తామని తెలిపారు. ఉద్యోగుల సమస్యను సానుకూలంగా పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.అదేవిధంగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన తప్పనిసరిగా వేతనాలు చెల్లించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జీతాల చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూమా గౌడ్, మద్దెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పోర్టల్‌పై పూర్తి అవగాహన పెంచుకోండి

**భూ రికార్డుల్లో పారదర్శకతే ప్రభుత్వ లక్ష్యం**

**పూర్తి స్థాయి అవగాహనతో ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలి**

**రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచన**




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రాష్ట్ర ప్రభుత్వం భూ పరిపాలనలో సంస్కరణలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న భూ భారతి పోర్టల్ ద్వారా ప్రజలకు భూ సంబంధిత సేవలను వేగవంతంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించేందుకు రెవెన్యూ శాఖ సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధ్యక్షతన జిల్లాలోని అన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లకు భూ భారతి పోర్టల్ నిర్వహణ, భూ భారతి చట్టం, ఆన్‌లైన్ దరఖాస్తుల పరిశీలన, పరిష్కార విధానంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ,...... భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా సకాలంలో సేవలు అందించడం, భూ వివాదాలను తగ్గించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌ను రూపొందించిందన్నారు. ఈ లక్ష్యాల సాధనలో రెవెన్యూ శాఖ సిబ్బంది కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు. భూ భారతి పోర్టల్‌కు సంబంధించిన ఎలాంటి సందేహాలు వచ్చినా సంబంధిత అధికారులను నిస్సందేహంగా సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలని శిక్షణలో పాల్గొన్న జూనియర్ అసిస్టెంట్లకు సూచించారు. కొన్నిసార్లు తెలియకుండానే తప్పులు జరిగే అవకాశం ఉంటుందని, అలాంటి సందర్భాల్లో తహసీల్దార్లు వంటి అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఉద్యోగి తన పనిని అత్యంత నిబద్ధత, ఏకాగ్రతతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. దరఖాస్తుదారులకు స్లాట్ బుకింగ్, విచారణ తదితర తేదీల వివరాలను ముందుగానే తెలియజేస్తే వారు సమయపాలన పాటించేందుకు అవకాశం ఉంటుందని, ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. భూ భారతి పోర్టల్ లాగిన్ వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ప్రతి రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ పోర్టల్‌లోని అన్ని మాడ్యూళ్లపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భూ సంబంధిత దరఖాస్తులను నమోదు చేసే దశ నుంచి పరిష్కరించే వరకు ప్రతి చర్యను ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులో పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సేవలందింపులో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. శిక్షణలో భాగంగా భూ భారతి చట్టంలోని వివిధ అధికరణలు, వాటి అమలు విధానం, రెవెన్యూ అధికారుల బాధ్యతలు, చట్టపరమైన అంశాలను సవివరంగా వివరించారు. ప్రస్తుతం భూ భారతి పోర్టల్‌లో భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారానికి 13 రకాల మాడ్యూళ్లు అందుబాటులో ఉన్నాయని, గతంలో ఇదే ప్రక్రియ 33 రకాల మాడ్యూళ్ల ద్వారా నిర్వహించబడేదని, ప్రజలకు మరింత సులభమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం విధానాలను సరళీకృతం చేసి, మాడ్యూళ్ల సంఖ్యను తగ్గిస్తూ సేవల సామర్థ్యాన్ని పెంచిందని వివరించారు. ప్రతి మాడ్యూల్ పరిధి, దరఖాస్తుల నమోదు విధానం, పరిశీలన, ధ్రువీకరణ, అనుమతులు, తిరస్కరణకు గల కారణాలు, ఆన్‌లైన్ ప్రక్రియలో పాటించాల్సిన జాగ్రత్తలను ఉదాహరణలతో వివరించారు. శిక్షణలో పాల్గొన్న జూనియర్ అసిస్టెంట్లు అడిగిన సందేహాలను నివృత్తి చేస్తూ, భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలందించే విధంగా సూచనలు చేశారు. జిల్లాలో భూ పరిపాలనను మరింత సమర్థవంతంగా మార్చేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలకమని, భూ భారతి పోర్టల్‌పై పూర్తి స్థాయి అవగాహనతో పనిచేయడం ద్వారా భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారం వేగవంతమై, ప్రజల్లో ప్రభుత్వంపై మరింత విశ్వాసం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ఆర్డీవో బన్సీలాల్, శిక్షణ తరగతుల్లో రెవెన్యూ అంశాలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కార విధానం, భూ రికార్డుల నిర్వహణ చరిత్ర తదితర అంశాలపై జూనియర్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చెన్నయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు అశోక్, హర్షవర్ధన్, ఆర్డీవో బన్సీలాల్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, రెవెన్యూ శాఖ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన



**రామకృష్ణాపూర్, ఆగస్టు 5 (క్రైమ్ మిర్రర్):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని కాకతీయ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ ఆదేశాల మేరకు, ఏరియా ఆస్పత్రి డివై సీఎంఓ డా. మధుకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డా. లలిత గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం అత్యంత అవసరమని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువుకు అవసరమైన సంపూర్ణ పోషకాహారంతో పాటు రోగనిరోధక శక్తి లభిస్తుందని వివరించారు. తల్లిపాలు శిశువు ఎదుగుదలకు, తల్లి ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# సమస్యలపై స్పందించిన వారిని బెదిరించడం తగదు: టీఆర్పీ

**ఔరంగ్‌నగర్ సమస్యపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆందోళన**

**మురికి నీటి సమస్యపై డీపీఓకు వినతిపత్రం**

**ప్రజా సమస్యలు ప్రస్తావించిన వారిని బెదిరించడం సరికాదు**

**ఫిర్యాదుదారుడిని బెదిరించడంపై విచారణ కోరిన నేతలు**

**ఆడియో రికార్డు ఆధారంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**విచారణతో పాటు సమస్యకు శాశ్వత పరిష్కారం కోరిన టిఆర్పీ నాయకులు**



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 05:** మొగుడంపల్లి మండలం ఔరంగ్‌నగర్ గ్రామపంచాయతీ 8వ వార్డులో మురికి నీటి సమస్యపై ఫిర్యాదు చేసిన వ్యక్తిని సర్పంచ్ బెదిరించారంటూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు జిల్లా పంచాయతీ అధికారి కి బుధవారం వినతిపత్రం సమర్పించారు. టిఆర్పీ నాయకులు తెలిపిన వివరాల ప్రకారం, 8వ వార్డులో నెలకొన్న మురికి నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ సెక్రటరీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అనంతరం గ్రామ సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో ఫోన్‌ను సర్పంచ్‌కు ఇవ్వగా, ఆయన బెదిరింపు ధోరణిలో మాట్లాడినట్లు ఆరోపించారు. దీనికి సంబంధించిన ఆడియో రికార్డు తమ వద్ద ఉందని, విచారణ సందర్భంగా అందజేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారిని బెదిరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ఔరంగ్‌నగర్ గ్రామపంచాయతీ 8వ వార్డులో మురికి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నవాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రేమలత, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి, మొగుడంపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సదాశివపేట మండల అధ్యక్షుడు జి. శంకర్, మునిపల్లి మండల అధ్యక్షుడు నరేష్, సంగారెడ్డి టౌన్ మహిళా అధ్యక్షురాలు రజిత, మునిపల్లి మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, లతీఫ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్

**పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్**



**మంచిర్యాల,ఆగస్టు 5 (క్రైమ్ మిర్రర్) :** మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి సేవలను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు, సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. గ్రామాల్లో స్థానిక ఉపకేంద్రాల సిబ్బంది అందుబాటులో ఉండాలని, వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉచిత మందుల నిల్వ వివరాలను రోజూ 'ఈ-ఔషధి' పోర్టల్‌లో కచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు.వానకాలంలో కీటక జనిత, నీటి ద్వారా వచ్చే వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల నిర్ధారణకు ఆర్డీసీటీ కిట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, డయేరియా, కాలరా, కామెర్లు, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించకుండా పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. వీధి ఆహార పదార్థాలను తినవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పరిశుభ్రత కోసం ప్రతి వారంలో రెండు రోజులు 'ఫ్రైడే' (డ్రై డే) కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు.14 ఏళ్ల వయస్సు ఉన్న బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని, 30 ఏళ్లు దాటిన వారికి బిపి, షుగర్ వంటి అసంక్రామ్య వ్యాధుల పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేయాలని ఆదేశించారు. గర్భిణుల నమోదు, క్రమం తప్పకుండా పరీక్షలు, ఆసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. పిల్లలందరికీ 100 శాతం టీకాలు వేయించాలని స్పష్టం చేశారు. పీహెచ్‌సీలో అందిస్తున్న వైద్యసేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజలకు మరింత అవగాహన పెంచేలా ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.అనంతరం, రెడ్ క్రాస్ సొసైటీ, స్థానిక ప్రజాప్రతినిధి సర్వోత్తమ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని డీఎంహెచ్‌వో సందర్శించి రక్తదాతలను అభినందించారు. ఆశా కార్యకర్తలు గ్రామాల్లో పర్యటిస్తూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి, నాయకులు పున్నమి చందర్, నల్లాల రాజేందర్, రాజకుమార్ నాయక్, కొత్త సత్తిరెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో నాందేవ్, వెంకటసాయి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభతో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్ ప్రజాభవన్‌లో డాక్టర్ స్వర్ణలత సహోదరి ఫౌండేషన్ మరియు మెప్మ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనిఫామ్ టైలరింగ్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళా అభ్యర్థులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సర్టిఫికెట్లు మరియు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ స్వర్ణలత సహోదరి ఫౌండేషన్ చేపట్టిన ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం మహిళలను స్వయం ఉపాధి వైపు నడిపిస్తూ ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని అభినందించారు. యూనిఫామ్ టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలు తమ ప్రతిభతో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, డివిజన్లలో నిర్వహించి మరింత మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.



## విద్యార్థులకు వాటర్ బాటిళ్లు పంపిణీ చేసిన '93--94 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందించాలనే ఉద్దేశంతో 'దోస్త్ మేరా దోస్త్' 1993--94 బ్యాచ్ సభ్యులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ బ్యాచ్ రిజిస్ట్రేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని 100 మంది విద్యార్థినులకు వాటర్ బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 5న తమ స్నేహబంధాన్ని గుర్తు చేసుకుంటూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని సభ్యులు తెలిపారు. విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, ఈ చిన్న కానుక వారికి ఉపయోగపడాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి గ్రూప్ సభ్యునికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవకు సంబంధించిన మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాల రామకృష్ణ, రాజు పంతులు, మహేందర్ రెడ్డి, అబ్దుల్ అంజత్, లక్ష్మణ్, సతీష్ కుమార్, తోట సంతోష్, శ్రీరామ్ రెడ్డి, సుధ, గోని రాజేశ్వర్ గౌడ్, చేవెళ్ల కృష్ణ, మాణిక్యం, లక్ష్మణ్, రాజశేఖర్ టీచర్, చేవెళ్ల పాండు, మున్నూరు ప్రభాకర్, జోగన్న, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపల్ అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి

**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. కిరణ్మయి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సందర్శించి, వాటి పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జరుగుతున్న పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. వెంకటనారాయణ, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ. యోగేష్, డిప్యూటీ ఇంజినీర్ జగదీశ్వరుడు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## నాటిన మొక్క బతికితేనే హరితహారం సఫలం

**ఎంపీడీఓ సునీత**

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** నాటిన ప్రతి మొక్కను సంరక్షించి వాటిని వృక్షాలుగా తీర్చిదిద్దినప్పుడే హరితహారం కార్యక్రమం నిజమైన విజయాన్ని సాధిస్తుందని ఎంపీడీఓ సునీత అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన మొక్కలను నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మొక్కలు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని, స్వచ్ఛమైన గాలి, పచ్చని ప్రకృతి, భావితరాల ఆరోగ్యకరమైన జీవనానికి మొక్కల సంరక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను తమ సొంత ఆస్తిగా భావించి క్రమం తప్పకుండా నీరు పోయడం, రక్షణ కల్పించడం, వాటి పెరుగుదలను పర్యవేక్షించడం వంటి బాధ్యతలను నిర్వర్తించాలని ఆమె సూచించారు. ప్రభుత్వ శాఖలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేసినప్పుడే హరితహారం లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి,పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ గుండాల లింగయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

## రామకృష్ణపూర్ కోల్ వాషరీని పరిశీలించిన ఉన్నత స్థాయి బృందం

**రామకృష్ణపూర్, ఆగస్టు 5 (క్రైమ్ మిర్రర్):** మందమర్రి ఏరియా పరిధిలోని రామకృష్ణపూర్ కోల్ వాషరీని ఉన్నత స్థాయి బొగ్గు ధ్రువీకరణ కమిటీ ప్రతినిధుల బృందం బుధవారం సందర్శించింది. వాషరీలోని స్లర్రీ, రిజెక్ట్స్ స్టాక్ కోల్ నిల్వలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్రంగా ధ్రువీకరించింది. అనంతరం వాషరీలో ఉన్న బొగ్గు నిల్వలు, నాణ్యతా ప్రమాణాలు, నిర్వహణ తీరుపై అధికారుల బృందం సమీక్ష నిర్వహించింది. నిల్వల నిర్వహణ, నాణ్యత నియంత్రణ ప్రక్రియలను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించింది. ఈ తనిఖీలో కార్పొరేట్ స్థాయి అధికారులు ఏ. మనోహర్ (జీఎం--సీపీ అండ్ పీ), ఏ. రవికుమార్ (జీఎం--క్వాలిటీ), రాఘవేందర్ రావు (జీఎం--సర్వే), చక్రవర్తి (జీఎం--ఎఫ్ అండ్ ఏ), వీరభద్రరావు (జీఎం--క్వాలిటీ, బెల్లంపల్లి రీజియన్), మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పాల్గొన్నారు. అలాగే ఏజీఎం ఆర్.వి.ఎస్.ఆర్.కే. ప్రసాద్, డీజీఎం భుక్యా దేశాయ్, క్వాలిటీ విభాగం ఎస్సీ ప్రదీప్‌తో పాటు సర్వే, క్వాలిటీ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి: మంత్రి గడ్డం వివేక్



**మంచిర్యాల ఆగస్టు 5 (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ సూచించారు. బుధవారం చెన్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌తో కలిసి కోటపల్లి, చెన్నూర్, భీమారం, జైపూర్ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావివ్వకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వివిధ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అమృత్--2.0 పథకం కింద చెన్నూర్ నియోజకవర్గంలో సుమారు రూ.100 కోట్లతో నీటి ట్యాంకులు, పైప్‌లైన్‌ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సెంట్రల్, సోలార్ లైటింగ్ వ్యవస్థల ఏర్పాటు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం వంటి పనులు కూడా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన నేపథ్యంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, నీటి ట్యాంకులు, విద్యుత్ స్తంభాలు తదితర మౌలిక వసతుల పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. గుత్తేదారులకు అప్పగించిన పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి జాప్యం లేకుండా పూర్తి చేయాలని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పుష్కర ఘాట్లు, రహదారులు, భక్తులకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాల పంపిణీ

**మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్**




**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 81 మంది పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత ప్రమాద బీమా పథకం సౌకర్యాన్ని కల్పించారు. బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు నిర్వహించిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. కిరణ్మయి కార్మికులకు బీమా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని అన్నారు. వారి భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి మున్సిపల్ పాలకవర్గం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రమాద బీమా పథకం కార్మికులకు భరోసాగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. వెంకటనారాయణ, వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ. యోగేష్, ఎస్‌బీఐ శంకర్‌పల్లి శాఖ మేనేజర్ వెంకటేష్, సర్వీస్ మేనేజర్ వై. స్వర్ణ, మేనేజర్ వి. అంజన్ కుమార్, మెప్మా టీఎంసీ జి. వినోద్ కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# గాంధారి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

**భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నతాధికారులు**

**రామకృష్ణాపూర్, ఆగస్టు 5(క్రైమ్మిర్రర్):** రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 9న ఆదివారం నిర్వహించనున్న గాంధారి బోనాల జాతర ఏర్పాట్లను ఉన్నత పోలీసు అధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్‌తో పాటు బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, మందమర్రి సీఐ రమేశ్, కాసిపేట ఎస్ఐ అంజనేయులు, స్థానిక ఎస్ఐ శ్రీధర్ తదితరులు జాతర ప్రాంతాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పరిశీలించారు. ముఖ్యంగా జాతర సందర్భంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ఏర్పాట్లు, భక్తుల రాకపోకలు సజావుగా కొనసాగేలా చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం నేషనల్ హైవే అథారిటీ అధికారి సునీల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం బ్యారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ఇతర సౌకర్యాలను కల్పించారు. జాతరకు హాజరయ్యే భక్తులు పోలీసు అధికారులు సూచించే ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో జాతర నిర్వహణకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు



# మల్కాజిగిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో విస్తృత సైబర్ జాగురూకత కార్యక్రమాలు

**పార్కులు, విద్యాసంస్థల్లో వందలాది మందికి అవగాహన -- ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని వనస్థలిపురం ఏ సి పి కాశి రెడ్డి సూచన**

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, ఆగస్టు 5:** ప్రజల్లో పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా మల్కాజిగిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో బుధవారం విస్తృత స్థాయిలో "సైబర్ జాగురూకత" కార్యక్రమాలు నిర్వహించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ శ్రీమతి బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్స్ స్టేషన్ అధికారులు, వనస్థలిపురం పోలీసులు సంయుక్తంగా ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం సంజీవని వనం పార్క్ (ఇంజాపూర్), వివేకానంద పార్క్ (ఎన్‌జీవోస్ కాలనీ), డీర్ పార్క్ (ఆటోనగర్)లో వాకింగ్‌కు వచ్చిన ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం మధ్యాహ్నం కృష్ణవేణి కళాశాల, సాగర్ కాంప్లెక్స్ సమీపంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**పలు రకాల సైబర్ మోసాలపై వివరణ**

ఏ సి పి కాశిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాలు దాలుస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, జాబ్ ఫ్రాడ్స్, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాలు, ఫోటో మార్ఫింగ్, డేటా హ్యాకింగ్, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా అకౌంట్ హ్యాకింగ్ వంటి నేరాల గురించి ప్రజలకు, విద్యార్థులకు ఆయన వివరించారు. సైబర్ నేరస్థులు అమాయకులను ఎలా లక్ష్యంగా చేసుకుంటారు, మోసపూరిత లింకులు, నకిలీ వెబ్‌సైట్లు, ఫేక్ కాల్స్, సోషల్ మీడియా ద్వారా ఎలా మోసాలు జరుగుతున్నాయో ఉదాహరణలతో సహా కాశిరెడ్డి వివరించారు. ఇటీవల నమోదైన కొన్ని కేసులను ప్రస్తావిస్తూ అప్రమత్తతే రక్షణ అని సూచించారు.

**1930 హెల్ప్‌లైన్ ప్రాధాన్యతపై అవగాహన**

ఏదైనా ఆన్‌లైన్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ టి1930లకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. అలాగే సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను వెంటనే సంప్రదించాలని తెలిపారు. బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంత త్వరగా నిధులను నిలిపివేసే అవకాశం ఉంటుందని వివరించారు.

**విద్యార్థులు, ప్రజల్లో విశేష స్పందన**

పార్కుల్లో నిర్వహించిన కార్యక్రమాలకు వాకింగ్‌కు వచ్చిన









మహిళలు, యువత, వృద్ధులు ఆసక్తిగా పాల్గొన్నారు. కృష్ణవేణి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు సైబర్ భద్రతకు సంబంధించిన పలు సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని అధికారులు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, సైబర్ క్రైమ్స్ ఏసీపీ శివశంకర్, వనస్థలిపురం ఎస్‌హెచ్‌వో రవిబాబు, సైబర్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్లు కృష్ణంరాజు, నాగచారి, వనస్థలిపురం ఎస్‌ఐలు గిరీష్, నాగరాజు, అనిల్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలపై పిర్యాదు

**కష్టకాలంలో అన్నదాతలకు అండగా ఉండండి**

**దొంగతనాలపై నిఘా పెట్టండి**

**నేరేడుచర్ల ఎస్ఐ కి బిఆర్ఎస్ నేతల విజ్ఞప్తి**

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తీవ్రమైన మానసిక ఆర్థిక ఇక్కట్లలో ఉన్న వారికి పోలీస్ డిపార్ట్మెంట్ వారు తమ పూర్తి సహాయ సహకారాలు వారి కోసం వెచ్చించాలని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో నేరేడుచర్ల మండల వ్యాప్తంగా రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్లు కాపరువైరు ఇతరత్రా పనిముట్లను కొందరు దొంగిలించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎస్సై గోపాల రెడ్డికి ప్రతిపత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ....ఎల్నీనో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఒకపక్క రైతులను వెంటాడుతున్నాయని మరోపక్క మోటార్లు కాలిపోతున్నాయనీ , ఇంకొకపక్క చిల్లర దొంగలు రైతులకు చెందిన ట్రాన్స్ఫార్మర్ల పరికరాలు ఎత్తుకెళ్తున్నారని, ఈ పరిస్థితుల్లో వారిని కాపాడాల్సిన బాధ్యత సమాజం పైన పోలీసులు పైన ఉందని దొంగతనాలు వృత్తిగా చేసుకొని జీవించేవారు కూడా రైతుల పట్ల తగు రీతిలోనే వ్యవహరించాలని తమ వ్యక్తిగతమైన దురలవాట్లు తీర్చుకునేందుకు రైతులను బలి చేయవద్దని, ప్రతిరోజు పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా రైతుల ట్రాన్స్ఫార్మర్లు దొంగతనానికి గురి అయ్యాయని వార్తలు చదువుతుంటే కడుపు దహించుకుపోతుందని, ఆరుగాలం క్షమించి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు అధిక వడ్డీలు ప్రకృతి వైపరీత్యాలు పంట కొనే నాథుడు లేక గిట్టుబాటు ధర రాక అన్ని ఇతి బాధలను ఎదుర్కొని దేశానికి తిండి పెట్టే రైతన్నల పట్ల దయ జాలి సానుభూతితో వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమం లో కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, రైతు నాయకులు రాంరెడ్డి ,అంబటి నాగయ్య, కంపసాటి రాంమూర్తి ,అంబటి మాదవి, మాతంగి శేఖర్, అరె శ్రీకాంత్ ,షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో న్యూ పద్మా నగర్‌లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటన

**డ్రెయిన్లలో పూడిక, నిర్మాణ సామగ్రి తొలగించి వరద నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశంలి**

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, ఆగస్టు 5:** చంపాపేట్ డివిజన్ పరిధిలోని న్యూ పద్మా నగర్ కాలనీలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా బాక్స్ డ్రెయిన్ల నుంచి వరద నీరు పొంగిపొర్లి సమీపంలోని ఇండ్లలోకి చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్‌బీ నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బుధవారం న్యూ పద్మా నగర్ కాలనీలో పర్యటించి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వంగ శంకరమ్మ ప్రాంతం నుంచి నిర్మించిన నూతన బాక్స్ డ్రెయిన్ పనులు పూర్తయినప్పటికీ, డ్రెయిన్లలో పేరుకుపోయిన పూడికను తొలగించకపోవడం, అలాగే నిర్మాణ సమయంలో ఉపయోగించిన ఇసుక బస్తాలు, సెంటరింగ్ సామగ్రిని తొలగించకపోవడంతో వరద నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి నీరు ఇండ్లలోకి చేరుతోందని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, అన్ని బాక్స్ డ్రెయిన్లను తక్షణమే తెరిచి పూడిక, చెత్తాచెదారం, నిర్మాణ సామగ్రిని పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. వరద నీరు ఎలాంటి ఆటంకం లేకుండా సాఫీగా వెళ్లేలా అత్యవసర చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా న్యూ పద్మా నగర్‌తో పాటు పరిసర కాలనీల్లోని డ్రెయిన్లలో కూడా వరద నీటి ప్రవాహం నిరంతరాయంగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, కృష్ణమాచారి, గండికోట శ్రీనాథ్, సదానంద రెడ్డి, రవి ముదిరాజ్, ఉమామహేశ్వర్, శివ, జగదీశ్,



సురేందర్ రెడ్డి, వసంత, వసంత్, రాజశేఖర్ రెడ్డి, కాలనీవాసులు అల్లంపల్లి శ్రీనివాస్, జయవర్ధన్ రెడ్డి, విజయానంద్ రెడ్డి, శ్రీను యాదవ్, శ్రీనుపంతులు, యాదయ్య, సుధాకర్ రెడ్డి, నరహరి రావు తదితరులు పాల్గొన్నారు.